# VISAKHAPATNAM APARTMENT

# RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)

# & NIVAS

## News Bulletin – 5

**విశాఖపట్నం** **తేది : 22.09.2021**

## ట్రూ అప్ ఛార్జిలా ? లై అప్ చార్జీలా ?.

ఆంధ్ర ప్రదేశ్ లో విద్యుత్తు కోసం 2014-15 నుండి 2018-19 వరకు అదనంగా పెట్టిన ఖర్చుల నిమిత్తము ఖాతాదారుల నుండి 3,669 కోట్ల రూపాయలు ట్రూ అప్ చార్జీలు వసూలు చేసుకోవచ్చని APERC ఆదేశాలు జారీ చేసింది. APEPDCL మరియు APSPDCL లు తమకు ఈ ఐదేళ్లలో 19,603 కోట్ల రూపాయలు అదనపు ఖర్చు అయిందని APERC కి విన్నవించుకున్నాయి. ముందుగా నిర్ణయించుకున్న costs కంటే Fixed costs, Variable costs, Carrying costs భారీగా పెరగడం వలన ఇంత పెద్ద ఎత్తున అదనపు ఖర్చు అయిందని డిస్కోమ్ లు పిటిషన్ లో తెలిపాయి. వారి లెక్కల ప్రకారము 2014-15 లో 861 కోట్ల రూపాయలు, 2016-17 లో 11,144 కోట్లు, 2017-18 లో 3,257 కోట్లు 2018-19 లో 4,352 కోట్లు అదనంగా ఖర్చయింది. అయితే వీటిని పరిశీలించి ట్రూ అప్ చార్జీలను 3,103 కోట్లుగా APERC నిర్ధారించింది. ఈ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబట్టుకోవాలని లేనిచో ఖాతాదారుల నుండి 10% వడ్డీతో వసూలు చేసుకోవాలని ఆదేశాలిచ్చింది. ఈ ట్రూ అప్ చార్జీలను వడ్డీతో కలిపి 3,669 కోట్ల రూపాయలను ఆగష్టు 2021 నుండి ఫిబ్రవరి 2022 బిల్లులతో కలిపి వసూలు చేసుకోవచ్చని తెలిపింది.

ఈ ట్రూ అప్ చార్జీలు ప్రస్తుతం ఖాతాదారులు వాడుకున్న కరెంట్ యూనిట్ల ధరకు కలిపి బిల్లులు ఇస్తారు. దీని వల్ల ప్రస్తుతం మనం వాడుకునే కరెంట్ యూనిట్ ధర APEPDCL పరిధిలో 0.44 రూపాయలు మరియు APSPDCL పరిధిలో 1.27 రూపాయలు పెరుగుతుంది. గతంలో కంటే ప్రతి ఇంట్లోనూ అవసరానికి తగినట్లుగా ఎంతో కొంత విద్యుత్తు వాడకం పెరుగుతుంది. గతంలో తక్కువ యూనిట్లు వాడుకున్నా సరే, ఇప్పుడు మనం వాడుకొనే అధిక కరెంట్ యూనిట్ల పైనే ట్రూ అప్ చార్జీలు

పడతాయి. అద్దె కున్న వారు ఇల్లు మారితే, అంతకు ముందు ఆ ఇంట్లో నివసించిన వారి ట్రూ అప్ చార్జీలు ప్రస్తుతం ఆ ఇంట్లో ఉండేవారు చెల్లించాలి. ప్రభుత్వ ఉచిత విద్యుత్తు పొందే వారు కూడా ట్రూ అప్ చార్జీలు మాత్రం చెల్లించాల్సి ఉంటుంది. కనిష్ట స్లాబ్ లో వుండే పేదవారు కూడా గరిష్ట స్లాబ్ లో వారి లాగే అదే రేటులో ట్రూ అప్ చార్జీలు చెల్లించాలి. ఇది చాలా అన్యాయం.

ఈ ట్రూ అప్ చార్జీలు అంటే ఏమిటి ?

ఏ ఏడాదికి ఆ ఏడాది సరఫరా అవసరాల కోసం డిస్కోమ్ లు విద్యుత్తు కొనుగోలు చేస్తాయి. అయితే ముందుగా కుదుర్చుకున్న ఒప్పందాల రేట్ల కంటే లేదా ముందుగా అంచనాకి వచ్చిన రేట్ల కంటే అదనంగా అయిన ఖర్చు మరియు ఇతర ఆదాయ వ్యయాలు బేరీజు వేసుకున్న అనంతరం మిగిలిన తగులు ట్రూ అప్ చార్జీలు.

అసలు ఈ అదనపు ఖర్చులు పెరగడానికి ఖాతాదారులు ఏ మేరకు బాధ్యులు ?

డిస్కోమ్ లు తమ ఆపరేషన్ లలో విద్యుత్ లీక్ లు నివారించుకోక పోతే విద్యుత్ వృధా అయి నష్టాలొస్తాయి. ప్రభుత్వం వివిధ సెక్షన్ ల స్థాయిలను బట్టి, వారికి సహాయం అందించాల్సిన అవసరాన్ని బట్టి అలాగే వారి రాజకీయ అవసరాలను బట్టి సబ్సిడీలు ప్రకటిస్తుంది. ఆ సబ్సిడీలు డిస్కోమ్ లు అమలు పరుస్తాయి. వీటి ఖర్చు తదనంతరం ప్రభుత్వం భర్తీ చెయ్యాలి. చెయ్యక పోతే డిస్కోమ్ లకు నష్టాలొస్తాయి. డిస్కోమ్ లు విద్యుత్ జనరేషన్ కంపెనీ ల నుండి విద్యుత్ కొనుగోలు చేస్తాయి. విద్యుత్ సంస్కరణ లలో భాగంగా జనరేషన్ కంపెనీ లను ప్రైవేటీకరించారు. ప్రైవేటు కంపెనీలకు ప్రోత్సాహం ఇచ్చే పేరుతో ప్రభుత్వ రంగ జనరేషన్ కంపెనీ ల నుండి తక్కువ ధరకు విద్యుత్ లభ్యమవుతున్నా సరే, ప్రైవేటు కంపెనీ ల నుండి వారు ఉత్పత్తి చేసినదంతా అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటివి నివారిస్తే ఖర్చులు తగ్గుతాయి.

అలాగే సోలార్ విద్యుత్ ఉత్పాదనకు ఖర్చు ఎక్కువ. కానీ, సోలార్ పవర్ ని ఉపయోగించడం వలన ముడి సరుకు నిల్వలు తరిగి పోవడం జరగదు. కాబట్టి, సోలార్ పవర్ ఉపయోగించడం దీర్ఘ కాలిక ప్రయోజనాల దృష్ట్యా అవసరమే. కానీ, దీని కోసం అయ్యే అదనపు ఖర్చు డిస్కోమ్ లకు ప్రభుత్వమే భర్తీ చెయ్యాలి.

**ఈ ట్రూ అప్ చార్జీలు మార్చ్ 2022 తో ఆగుతాయా ?**

**ఆగవు. ఎందుకంటే 2019-20 కి సంబంధించిన నష్టాల భర్తీ కోసం 2,542 కోట్ల రూపాయల ట్రూ అప్అ చార్జీలు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వమని కోరుతూ APERC కి APEPDCL పిటిషన్ పెట్టుకుంది. దీనిపై కూడా త్వరలో APERC పరిశీలించి అనుమతి మంజూరు చేస్తుంది. కాబట్టి, ఏప్రిల్ 2022 నుండి 2019-20 కి సంబంధించిన ట్రూ అప్ చార్జీలు అమలులోకి వస్తాయి. ఆ తర్వాత 2020-21 కి సంబంధించినవి. ఆలా ట్రూ అప్ చార్జీలు మనపై బాదుతూనే వుంటారు. ఇది దొడ్డి దారిన కరెంట్ చార్జీల పెంపుదల. ఇవి ట్రూ అప్ ఛార్జీలా కాదు కాదు లై అప్ చార్జీలు.**

**వీటన్నింటిని మించి ఘోరమైన దాడి పొంచి వుంది . అదేమిటంటే, విద్యుత్ సంస్కరణల ద్వారా డిస్కోమ్ ల ప్రైవేటీకరణ చెయ్యాలని, ఆలా చేస్తే ఆయా రాష్ట్రాలకు అదనపు ఋణం తీసుకోవడానికి అనుమతి నివ్వడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు పంపింది.**

**కరోనా సృష్టించిన భీభత్సం వల్ల ప్రజలు మానసికంగా, ఆర్థికంగా చితికిపోయి, ఈ విషవలయం నుండి ఎలా బయట పడాలో తెలియక సతమత మవుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రజలను ఆదుకోవడానికి బదులుగా కేంద్రం పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను రోజు రోజుకీ పెంచుతూనే వుంది. దాని వల్ల ఇతర నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతూనే వున్నాయి. దీనికి తోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆస్తి విలువపై ఆస్తి పన్ను, పౌర సేవలపై యూజర్ చార్జీలు వంటి పట్టణ సంస్కరణలతో పట్టణ బతుకుల్ని దుర్భరం చేస్తున్నాయి. ఎన్నికల ముందు తాము గాని అధికారం లోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచబోమని హామీ నిచ్చిన ప్రభుత్వాలు మాట తప్పుతున్నాయి. ప్రజలపై భారాలు పెంచే ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి. ఈ ముదనష్టపు విధానాల్ని తిప్పి కొట్టాలి. డిస్కోమ్ లకు వచ్చే నష్టాలకు ఏ విధంగానూ బాధ్యులు కానట్టి ఖాతాదారులపై ట్రూ అప్ చార్జీలు వెయ్యరాదు, రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి.**

## ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసన

**పెంచిన కరెంటు ట్రూ అప్ ఛార్జీలకు వ్యతిరేకంగా వార్వా నివాస్ ఈరోజు APEPDCL ఆఫీస్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. సన్నగా కురుస్తున్న వర్షాన్ని లెక్క చెయ్యకుండా వార్వా నివాస్ కార్యకర్తలు అన్యాయంగా పెంచిన కరెంటు చార్జీలను నిరసించారు. పెంచిన ట్రూ అప్ చార్జీలు రద్దు**

చెయ్యాలిఅని, విద్యుత్ సంస్కరణలను అమలు చేయరాదని, డిస్కామ్ లను ప్రైవేటీకరించరాదని, ట్రూ అప్ చార్జీలు ప్రభుత్వమే భరించాలని కోరుతూ నినాదాలు చేసారు.

జీవన్ సౌధ నుండి వార్వా సీతమ్మధార నాయకులు, GS రాజేశ్వర రావు నిరసనకారుల నుద్దేశించి ప్రసంగించారు. డిస్కామ్ లకు వస్తున్న నష్టాలకు వినియోగదారులకు ఏ విధమైన సంబంధము లేదు. ఈ నష్టాలకు ప్రధానకారణం ప్రభుత్వ విధానాలే. ముఖ్యంగా ప్రైవేటీకరణ విధానాలు. అంతే కాకుండా, ప్రైవేటు కంపెనీలకు ప్రోత్సాహం ఇచ్చేందుకు ప్రభుత్వ రంగ విద్యుదుత్పత్తి కంపెనీల కంటే ప్రైవేటు కంపెనీల ధర ఎక్కువయినా సరే వాటి నుండి పూర్తిగా విద్యుత్ కొనడానికి ముందుగా చేసుకున్న అగ్రీమెంట్లు. థర్మల్ పవర్ కంటే ధర ఎక్కువయినా సరే సోలార్ పవర్

కొనాలని ప్రభుత్వం నిర్ణయించడం. ట్రూ అప్ చార్జీలు మార్చ్ 2022 తో ఆగవు. తరువాత కూడా కొనసాగి శాశ్వతంగా మన బిల్లుల్లో భాగమవుతాయి. మహమ్మారి ప్రభావంతో జీవితాలు ఛిద్రం అయిన ఈ రోజులలో ఇలాంటి చార్జీలను ప్రజలపై మోపడం అన్యాయము మరియు అమానుషము, అని రాజేశ్వర రావు అన్నారు. ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి, ప్రజలపై వేసిన ఈ చార్జీలను రద్దు చెయ్యాలని కోరారు.

వార్వా నివాస్ ప్రతినిధి వర్గం APEPDCL సీఎండీ ని కలుసుకొని ట్రూ అప్ చార్జీలను ప్రజల బిల్లుల నుండి ఉపసంహరించాలని, ప్రభుత్వం నుండి ఈ నష్టాలను భర్తీ చేసుకోవాలని కోరుతూ ఒక మెమోరాండాన్ని సమర్పించారు.

N Prakash Rao, President, VARWA, BB Ganesh. General Secretary, VARWA, P Narayana Murty, General Secretary, VV Prabhakar, KV Ramana Murty, Balakrishna, P Latchi Raju and others participated.

**The Chairman cum Managing Director,**

APEPDCL,

Corporate Office,

Visakhapatnam,

Dear Sir,

Re**: Recovery of True up Charges from Consumers.**

It is distressing to note that an amount of Rs.3669 crores is thrust on the people of AP towards True up Charges. Charges on the consumers of APEPDCL are @ Rs.0.42 per unit from September to March 2022. We are again shocked to see the news today in Press that additional charges to the tune of 2542 crores would be levied on the consumers for additional losses incurred by Discoms during the year 2019-20. It appears from this that the True up charges would be levied continuously and be part of the power bills every month.

The losses are mainly due to imposition of privatisation policies in the guise of Electricity Reforms by the Central Government on the state governments as pre condition for some sanctions. In the process, private generation companies are encouraged instead of purchasing power from public sector companies at lower prices at the cost of the consumers.

Since the Discoms are incurring losses due to the policies of governments, it is unjust to shift the True up charges on to the shoulders of the consumers. As already the people are facing hell of a problem due to pandemic and heavy burdens due to the hike in prices of petrol, diesel, gas and their consequent effects, we request you not to levy True up charges on the consumers but to collect them from the state government.

Thanking you.

Yours Sincerely,

General Secretary.

## Press Statement

### VARWA Nivas Akkayyapalem Zone:

**VARWA-Nivas Akkayyapalem Zone meeting held today at Prasanth Mahal, Jagannadha Puram.**

**Addressing the meeting N Prakash Rao, President, VARWA said that Vizagites are questioning the passage of Property tax on Capital value despite serious opposition by the people and Varwa Nivas are challenging the decision in the court of Law. The meeting demanded that the house taxes are to be reviewed in consultation with the Civic Associations so that people's will will be prevailed. The meeting objected the way User Charges on Garbage are being forcibly thrust and demanded the GVMC to desist from such actions.**

**Opposing levying of True up Charges on the people, VARWA Nivas will be organising a Protest action at APEPDCL Office at 10am on Monday 13.09.2021.**

**VARWA Nivas Akkayyapalem Zone Committee is formed with A Krishna Mohan as President, KV Ramana Murty as Secretary, VV Prabhakar as Jt Secretary, Ch Trinadha Rao as Treasurer.**

---

**VARWA : అధ్యక్షులు N ప్రకాశ రావు, 9440662915, ప్రధాన కార్యదర్శి BB గణేష్, 9440133400, గౌరవాధ్యక్షులు ChLN శాస్త్రి, ఉపాధ్యక్షులు G విజయ్ కుమార్, కామేశ్వర రావు, జాయింట్ సెక్రెటరీ లు GV రమణ, T కామేశ్వర రావు, కోశాధికా ర్లు Y క్రిష్ణ మోహన్ & NV రమణా రెడ్డి**

**NIVAS: అధ్యక్షులు సి హెచ్ నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి పి నారాయణ మూర్తి, 9491789269, కోశాధికారి ఆర్ గణేష్ కుమార్.**

---

**B 25, Jeevan Soudha Apartments, MMTC Colony, HB Colony PO, Visakhapatnam, AP State - 530022.**